ప్రజాశక్తి
శుక్రవారం 23 డిసెంబర్ 2022
8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

తరలివచ్చిన రచయితలు

నేటి నుంచి తెలుగు మహాసభలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు సాహితీవేత్తలందరినీ ఏకతాటిపై నిలిపి, తెలుగు భాషా, సాహిత్యాభివృద్ధికి తోడ్పడేందుకు ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శుక్ర, శనివారాల్లో విజయవాడలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాలలో జరగనున్నాయి. తెలుగు భాషా సంస్కృతులను ప్రపంచానికి చాటి చెప్పాలన్న లక్ష్యంతో కృష్ణాజిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహించనుంది.

స్వభాషను పరిరక్షించుకుందాం - స్వాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో కృష్ణాజిల్లా తెలుగు రచయితల సంఘం, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ప్రపంచ సాహిత్య వేదిక సిద్ధార్థ అకాడమి (విజయవాడ) సౌజన్యంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో 5వ ప్రపంచ తెలుగు రచయితల మహా సభలు జరగనున్నాయి. 2007లో 'తెలుగు భాషోద్యమ నిర్మాణం' లక్ష్యంగా తొలిసారిగా విజయవాడ కేంద్రంగా మొదటి ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరిగాయి. 2011లో 'ఆధునిక సాంకేతిక రంగంలో తెలుగు' అనే అంశంపైనా రెండో మహాసభలు, 2015లో 'తెలుగు భాషాభివృద్ధి-యువత' అనే అంశంపైన మూడో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరిగాయి. దేశ, విదేశాల నుంచి ఎందరో తెలుగు ప్రముఖులు ఈ మహాసభల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత నుంచి నాలుగేళ్లకు ఒకసారి ఈ మహాసభలను నిర్వహించాలనే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో 2019వ సంవత్సరాన్ని అంతర్జాతీయ మాతృభాషల పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో నాలుగో మహాసభలు జరిగాయని ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.



సిద్ధార్థ ఆడిటోరియంలో సిద్ధమైన వేదిక

బిజెపి పాలిత రాష్ట్రాల్లో

దళితులపై పెరిగిన దాడులు

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి




మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి

ప్రజాశక్తి-ఉయ్యూరు

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై నానాటికీ దాడులు పెరిగిపోతున్నాయని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ఆందోళన వ్యక్తంచేశారు. ఉయ్యూరులోని మానికొండ శ్రామిక భవనంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో దళిత విభాగానికి చెందిన పిల్లలు మంచినీటి కుండలో నీరు త్రాగినా, పాఠశాల తరగతి గదుల్లో బ్లాక్ బోర్డులు ముట్టుకున్నా, రచ్చబండ అరుగులపై కూర్చున్నా, పెళ్లి ఊరేగింపులు చేసుకున్నా కులం పేరుతో దూషిస్తుండటమే కాకుండా దాడులు చేస్తున్నారన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. దాడులు చేస్తున్న పెత్తందారులను కాపాడే ప్రయత్నం పాలకులు చేస్తున్నారే తప్ప దళితులకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా దళితులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. దేశంలో దళితులపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ 5వ రాష్ట్రంగా ఉందన్నారు. దళితులపై దాడుల నివారణ కోసం పాలకులు ఏ మాత్రం కూడా ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. దళిత గిరిజన వాడల అభివృద్ధి కోసం పది సంవత్సరాలు పాటు పోరాడి సాధించిన ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని 2023తో ముగుస్తుందని ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్ కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులు మతం మారితే ఎస్‌సి హోదా వర్తింపజేయబోమని సుప్రీంకోర్టులో బిజెపి ప్రభుత్వం వాంగ్మూలం ఇవ్వడం దుర్మార్గమన్నారు. వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఐఐటి సెంట్రల్ యూనివర్శిటీలో ఎస్‌సి, ఎస్‌టి అధ్యాపకులను కేవలం 30శాతం (మిగతా 6లో)

మళ్లీ కరోనా భయం



- అప్రమత్తమైన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ
- పిహెచ్‌సిల్లో పరీక్షలు
- కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలకు ర్యాపిడ్ కిట్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: 'కోవిడ్ భయం మళ్లీ మొదలైంది. కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీచేయడంతో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు మొదలెట్టింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పరీక్షలకు అవసరమైన కిట్లను అందుబాటులో ఉంచింది. వైద్యులను అప్రమత్తం చేసింది. ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న బెడ్ల వివరాలను సేకరించింది.

పిహెచ్‌సిల్లో పరీక్షలు

మెడికల్ ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర సూపరింటెండెంట్లు, మచిలీపట్నం ఆసుపత్రి సూపరింటెండెంట్లతో రెండు రోజులుగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు జూమ్ మీటింగులు నిర్వహించారు. కోవిడ్ వ్యాధిని గుర్తించడంలోనూ, వ్యాప్తిని అరికట్టడంలో అప్రమత్తం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా జ్వరమూ, దగ్గు, జలుబు ఉన్న వారిని గుర్తించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో రోజుకు ముగ్గురికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. బుధ, గురువారాల్లో 50 పిహెచ్‌సిల్లో 300 మందికి పరీక్షలు నిర్వహించారు. ర్యాపిడ్ టెస్టుల్లో ఇప్పటివరకు ఏ ఒక్కరికీ పాజిటివ్ రాలేదు. పాజిటివ్ వచ్చిన వారికి ఆర్టీపిసిఆర్ టెస్టులు, ఆ తర్వాత కరోనా వేరియంట్‌ను గుర్తించేందుకు జినోమ్‌సీక్వెన్సి పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. 350 విలేజ్ క్లీనిక్‌ల(హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లు)కు 3,700 ర్యాపిడ్ టెస్టు కిట్లు తాజాగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పంపిణీ చేశారు. మరో 3 వేలు వరకు గతంలో ఇచ్చిన నిల్వలు క్లినిక్‌లలో అందుబాటులో ఉన్నాయి.

బహిరంగ ప్రదేశాల్లో తిరగొద్దు

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి గీతాబాయి

ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. సమూహాల్లో సంచరించడం తగ్గించాలి. తప్పనిసరి పరిస్థితుల్లో సమూహాల్లోకి వెళ్లాలంటే మాస్కులు ధరించాలి. జ్వరం దగ్గు, జలుబు ఉన్న వారు తొలుత ర్యాపిడ్ పరీక్షలు చేయించుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో తిరగడాన్ని మానుకోవాలి.

అందుబాటులో బెడ్లు

కోవిడ్‌కు గురైతే చికిత్స అందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఆసుపత్రుల్లో అందుబాటులో బెడ్లను గుర్తించింది. ప్రయివేటు, ప్రభుత్వాసుపత్రుల్లో 800 సాధారణ బెడ్లు, 5650 ఆక్సిజన్ బెడ్లు 560, 115 ఐసియు బెడ్లు అందుబాటులో ఉన్నట్లు గుర్తించింది. ప్రత్యేక పరిస్థితుల్లో అవసరం ఉంటే పిన్నమనేని సిద్ధార్థ, కామినేని ఆసుపత్రుల్లో బెడ్లను తీసుకుంటారు.

పని భద్రత కోసం పోరు



విజయవాడ లెనిన్ సెంటర్ నుంచి ర్యాలీగా వెళ్తున్న కార్మికులు, సిఐటియు నేతలు

సిఆర్‌డిఎను ముట్టడించిన రాజధాని పారిశుధ్య కార్మికులు

అధికారుల హామీతో ఆందోళన విరమణ

వార్త మెయిన్‌లో

ఓవరాల్ ఛాంపియన్ ఎపి

ముగిసిన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ పోటీలు

...వార్త 8లో



విజేతలకు ట్రోఫీలు అందజేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

తానా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం గోకరాజు పల్లి గ్రామంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ శిబిరంలో కంటి, దంత, గుండె, క్యాన్సర్ స్క్రీనింగ్, జనరల్ మెడిసిన్ విభాగాలలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, రోగులకు మందులను అందజేశారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, మహిళలకు కుట్టు మిషన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, రైతులకు రైతు కిట్లు, పవర్ స్ప్రేయర్లు ఉచితంగా అందజేశారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో వివిధ గ్రామాల నుండి 950 మంది పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లెల శ్రీనివాసరావు, మాజీ సర్పంచి పంచమర్తి రామకోటేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాద్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఉత్తర అమెరికా తాన ఫౌండేషన్ అధ్యక్షులు అజయ్ చౌదరి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం


ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని దబ్బాకుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. సీఎం చిత్రపటానికి 50 లీటర్ల పాలతో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొట్టే సునీల్, యూత్ ప్రెసిడెంట్ సోమ నవీన్, సునీల్, గోపి, నర్సింహారావు, రాముడు పాల్గొన్నారు.

ప్యూర్ ఈవీ ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ ఆవిష్కరణ


ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విద్యుత్ ద్విచక్ర వాహన సంస్థ ప్యూర్ ఈవీ ఇపుడు మొట్ట మొదటి కమ్యూట్ ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ ఎకోడ్రిఫ్ట్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధులు రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో ఎక్కువ మంది ఎలక్ట్రిక్ వాహనాల పట్ల ఆసక్తి చూపుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకకుని ఎకోడ్రిఫ్ట్ పేరుతో నూతన మోటార్ సైకిల్‌ను రూపొందించినట్లు తెలిపారు. గత ఏడాది ప్యూర్ ఈవీ సంస్థ ప్రీమియం మోటార్ సైకిల్ ఈట్రిస్ట్ 350ని విడుదల చేసిందని దీనిని మార్పులు చేసి వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సరికొత్తగా రూపొందించినట్లు తెలిపారు.


విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సామాజికవేత్త, జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. డిసెంబర్ 24న జరగనున్న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక వాగ్దేవి మహిళా కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగ దారుల నూతన చట్టంలో వచ్చిన పలుమార్పులను విద్యార్థులకు విశదీకరించారు. గతంలో వినియోగదారుడు వస్తువును ఎక్కడ కొనుగోలు చేస్తే అక్కడే ఫిర్యాదు చేయవలసి వచ్చేదని నూతన చట్టంతో ఎక్కడ కొనుగోలు చేసిన వినియోగదారుడు నివాసముంటున్న ప్రాంతంలో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అడ్వకేట్ కొంకిమళ్ళ సీతారాములు మాట్లాడుతూ వినియోగదారుడు తాను కొనుగోలు చేసిన వస్తువులో నాణ్యత లోపం ఉంటే 21 రోజుల్లోపు స్థానిక వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వినియోగదారుడు తనకు జరిగిన నష్టానికి పరిహారాన్ని పొందే పలు అవకాశాల గురించి విశధీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల ఉపాధ్యాయులు బదరి, కర్లపాటి ట్రస్ట్ ప్రతినిధులు కే సాయిరాం, ట్రస్ట్ సిబ్బంది పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి : వసంత


ఇబ్రహీంపట్నంలో...


నందిగామలో...

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : పాఠశాలల్లో సాంప్రదాయ పద్ధతుల్లో కాకుండా సరికొత్త ఈ లెర్నింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన ఈ ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థినులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన మండలంలో 693 మంది విద్యార్థులకు గాను 180 ట్యాబుల్ మొదటి విడతగా గురువారం పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 110 ఇబ్రహీంపట్నం హైస్కూల్లో 70 ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హజరైన వసంత మాట్లాడుతూ విద్యార్థులు ట్యాబ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.2కోట్లతో కొండపల్లిలో హైస్కూలును అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. కొండపల్లిలో బాలికల పాఠశాలలో జూనియర్ కళాశాల బాలుర పాఠశాలలోఐటిఐ కళాశాలల ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. జాతీయ రహదారి ప్ర క్కనే ఉన్న బాలికల పాఠశాల వద్దజాతీయ రహదారిని దాటేందుకు ఫుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మైలవరం : ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. జి కొండూరు జడ్పీ హైస్కూల్లో గురువారం విద్యార్థులకు ఈ ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ట్యాబ్స్‌లో సీబీఎస్ఈ సిలబస్ తో కూడిన పాఠ్యాంశాల రూపకల్పన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మీద రూ.55 వేల కోట్ల పైచిలుకు ఖర్చుపెట్టి నాడు -నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాల కంటే ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు నాయక్, ఎంఈఓ బాలాజీ నాయక్ ,ఎమ్మార్వో నరసింహారావు పాల్గొన్నారు.

'అమ్మకు అక్షర నైవేద్యం'కు అంతర్జాతీయ అవార్డులు

ప్రజాశక్తి-విజయవాడ : 'అమ్మకు అక్షర నైవేద్యం' మహా సంకలనానికి రెండు అంతర్జాతీయ అవార్డులు రావడం స్ఫూర్తిదాయకమని, సంపాదకురాలు బండి ఉష అభినందనీయురాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు కొనియాడారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం సంకలన సంపాదకురాలు బండి ఉష 'అమ్మకు అక్షర నేవేద్యం' సంకలనాన్ని కలెక్టర్ డిల్లీరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంకలనాన్ని పరిశీలించి తెలుగు సాహితీ చరిత్రలో అతి పెద్ద సంకలనం అని, 526 మంది కవులు స్పందించి తమ కవితలు, పద్యాలు, గేయాలను హైదరాబాదులోని సింహ వాహిని అమ్మవారిని స్తుతిస్తూ అక్షర నైవేద్యం పెట్టడం చిన్న విషయం కాదని, అనన్య సమాన్యమని అన్నారు. ఇందులో 20 మంది సినీ కవులు, 80 మంది డాక్టరేట్లు, 300 మంది తెలుగు పండితులు మరో 100 మంది ప్రతిష్టలైన కవులు ఈ పుస్తకంలో తమ కవితా ధారలు కురిపించారని కనుకనే ఇది తెలుగు రాష్ట్రాలలో మహా సంకలనంగా ముందుకు వచ్చిందన్నారు.

కొనసాగుతున్న నిరాహారదీక్షలు

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం మార్పుకు వ్యతి రేకంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న నిరాహారదీక్షలు ఏడో రోజు గురువారం కూడా కొనసాగాయి. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితం నిర్ణయాలతో మండల మార్పు చేయడానికి ప్రయత్నించటం సరైన పద్ధతి కాదని, అలాంటి ప్రయత్నాలు వెంటనే ఆపాలని లేనిపక్షంలో దశలవారం ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. మహిళా నాయకులు ఆది బుజ్జి, తోమాటి ఆగమ్మ, కుమ్మరి భాగ్యమ్మ, గంద్రు ఆగ్నేష్, వాసిరెడ్డి రాధా తదితరులు పాల్గొన్నారు. మహిళలు చేపట్ట నిరాహార దీక్షకు మాజీ ఎంపీపీ వట్టి కొండ సుజాత, కోడూరు నాగమణి, వాసిరెడ్డి మాధవి, వట్టి కొండ పార్థసారథి, వట్టి కొండ చంద్రమోహన్ సంఘీభావం తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం
కొండపల్లిలో సిఎం సహాయ నిధి చెక్కులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్ గురువారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం నియోజక వర్గంలో తాజాగా 45 మందికి రూ.24.75లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మైలవరం మండలంలో 8 మందికి రూ.2లక్షల9వేలు, జి.కొండూరు మండలంలో 13 మందికి రూ.6లక్షల 10వేలు, రెడ్డిగూడెం మండలంలో 7గురికి రూ.3లక్షల30వేలు, ఇబ్రహీం పట్నంలోని 8మందికి రూ.5లక్షల 44వేలు, విజయవాడ రూరల్ మండలంలో 9 మందికి రూ.7లక్షల 82 వేలు మంజూరు అయిన ట్లు తెలియజేశారు.

అన్నా క్యాంటీన్‌కు సరుకులు వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట
హైదరాబాద్ నగరానికి చెందిన స్రవంతి, కష్ణవేణి, భారతి, అర్చన అనే విద్యార్థులు బిఈడి పరీక్షల నిమిత్తం జగ్గయ్యపేట పట్టణంలో గత నాలుగు రోజులుగా ఉంటూ గురువారం పట్టణంలో జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ లో భోజనం చేశారు. వారికి అన్న క్యాంటీన్ లో పెట్టే భోజనం ద్వారా ఎంతో మంది పేద ప్రజల ఆకలి తీరుస్తున్నారని ఆకర్షితులై తమవంతుగా అన్న క్యాంటీన్ కు 50 కేజీల బియ్యం, 4 కేజీల సేమియా, 4 కేజీల పంచదారలను శ్రీరాం చిన్నబాబు ద్వారా మైనేని రాధాకృష్ణ కి అందజేశారు. మేక వెంకటేశ్వర్లు, కానూరి కిషోర్, కొల్లి మార్షల్ స్టాలిన్, పద్మనాభుని కుటుంబరావు పాల్గొన్నారు.

పలుచోట్ల ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు


ఇబ్రహీంపట్నంలో...


నందిగామలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ జానెట్ ఇనిస్ట్యూట్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం జానెట్ అధినేత రెవరెండ్ డాక్టర్ ఎన్ జె విన్‌స్టన్ జ్ఞాపకార్థ కూడిక, క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వెనిస్టన్ చేసిన సేవలు పూర్వ విద్యార్థులు వివరించారు. డాక్టర్ ఎన్ జె విన్‌స్టన్ కుమారులు ఇమ్మానియేల్ బాబు సెక్రటరీగా, షమవిల్సన్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి ఈ విద్యాసంస్థను ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పలువురు కొనియాడారు. జానెట్ ఇన్సిస్ట్యూట్ గురించి జానెట్ విన్‌స్టన్ సతీమణి నళిని ఆశాలత మాట్లాడుతూ ఈ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు పెద్ద పెద్ద హెూదాలలో ఉన్నారన్నారు. ఈ కార్యాక్రమంలో విద్యార్థులు ఆటలుపాటలతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక ఎస్ ఎస్ కే పాఠశాలలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జాన్ లాజరస్ ఏసుక్రీస్తు పుట్టుక, ప్రాణ త్యాగం చేసిన తీరును, విద్యార్థులకు వివరించారు. అనంతరం క్రీస్తు పుట్టుక గురించి నాటికలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి భావన, డైరెక్టర్ మోహన్ రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పాస్టర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : క్రీస్తురాజపురంలోని క్రైస్ట్ ది కింగ్ స్కూల్‌లో సెమి క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్రీస్తుయేసు జనాన్ని తెలియచేసే పశువుల పాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలుత పాఠశాల విద్యార్థులు పలు క్రైస్తవ గీతాలకు నత్యాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి విద్యార్థులకు పంచారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్. ఫాథర్ ఎమ్. ప్రకాష్ , ప్రిన్సిపల్ జోస్ ఫీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వత్సవాయి : జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం న్యాయవాదుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. న్యాయమూర్తులు ఆధ్వర్యంలో కెకు కట్ చేసి అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జూ టీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కొరుకుప్పల శ్రావణి, అడిషనల్ జూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మహిళా మైలబత్తుల శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర మాసు ధనుంజయుడు, వైస్ ప్రెసిడెంట్ దాసరి నాగేశ్వరరావు, కార్యదర్శి దామాల సంతోష్, న్యాయవాదులు గుంటక లక్ష్మీనారాయణ బసవరాజు, జోనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవీంద్ర రావు, తహసిల్దార్ నరసింహారావు , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలాగే 11వ వార్డులో అరుగు యూత్ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం పెద్ద సంఖ్యలో అన్నదానం చేశారు. నందిగామ ఎఎంసి ఛైర్మన్ మస్తాన్, రసూల్ పాల్గొన్నారు. అలాగే నందిగామ పట్టణంలోని 2వ వార్డు మయూరి థియేటర్ వద్ద నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకల్లో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గురువారం రాత్రి పాల్గొని కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతం

- వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

జిల్లాలో రెండు వారాలుగా గృహ నిర్మాణంలో మంచి పురోగతి సాధించినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో అమరావతి సచివాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి స్పందన, గహనిర్మాణం, రీసర్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు భూసేకరణ, గడపగడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫ రెన్స్ లో పాల్గొని జిల్లా ప్రగతి వివరించారు. జిల్లాలో మొత్తం మంజూరైన 93,245 గహాలకు గాను 79,353 గహాలు నిర్మాణాలు ప్రారంభించి. గ్రౌండింగ్ చేయడం జరిగిందని, 7,502 గహాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 669 లేఅవుట్లకు గాను 383 లేఅవుట్లలో మెరక, అప్రోచ్ రోడ్లు పూర్తి చేశామన్నారు. ఈ లేఅవుట్లలో గృహనిర్మాణాలు పూర్తి స్థాయిలో మొదలు పెట్టినట్లు తెలిపారు. మిగతా 247 లేఅవుట్లలో మెరక, అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయవలసి ఉందని, ఇందుకు గాను 150 కోట్ల రూపాయలు అవసరమని ఈ మొత్తం మంజూరు చేయాలని సీఎస్‌ను కోరారు. గృహ నిర్మాణాలు మంజూరైన లబ్దిదారులలో స్వయం సహాయక సంఘాలలో సభ్యులకు బ్యాంకు రుణాలు మంజూరుకు సంబంధించి జిల్లాలో 30 శాతం మందికి బ్యాంకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు.


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

. ఈ సమావేశంలో డిఇఓ తహెరా సుల్తానా, డ్వామా పీడి, హౌసింగ్ పీడీ ఇన్చార్జి జివి. సూర్యనారాయణ, డిఆర్ డిఏ పీడి పిఎస్ఆర్.ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ ఈరాస్వామి, సిపిఓ వై. శ్రీలత తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా పేర్ని నాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మచిలీవట్నం రూరల్ : మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య(నాని) పుట్టిన రోజు పురస్కరిం చుకుని చిన్నాపురం గ్రామం లోని ఎస్టి కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు జంపాన సుబ్ర హ్మణ్యం, శ్రీ బాల సరస్వతి వీవర్స్ సొసైటీ ఛైర్మన్ విట్టంశెట్టి.వెంకు మాస్టర్,పాలకేంద్రం ప్రెసిడెండ్ కాట్రం శ్రీను, హైస్కూల్ ఛైర్మన్ చిముటూరి భాస్కర్ పాల్గొన్నారు.



గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-బంటుమిల్లి

వచ్చే నెల1వ తేదీ నుంచి ప్రభుత్వం పెంచిన 2750 రూపాయల పింఛన్లు అందించనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని మల్లపరాజ గూడెంలో పర్యటించి ప్రభుత్వం చేస్తున్న పలు అభివద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలివెల చినబాబు, జడ్పిటిసి శ్రీమతి మలిశెట్టి వెంకటరమణ, సర్పంచ్ దూసనపూడి అవతారం, వైస్ ఎంపీపీ చిన్నారి బాబు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి జోగి రమేష్

కృష్ణా యూనివర్శిటీలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు అంబరాన్నంటాయి. బీటెక్ రెండవ సంవత్సరం విద్యార్థు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ కళాశాల ను వర్ణ శోభితం చేశారు. క్యాంపస్లో ఎక్కడ చూసినా కొత్త విద్యార్థుల సందడి కేరింతల నడుమ సాయంత్రం వరకు ఆహ్లాదకరంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య కె.బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ గణితానికి ఆధ్యుడిగా, ఆరాధ్యుడిగా నిలిచిన శ్రీనివాస రామానుజన్ జన్మదినం రోజున ఇలాంటి కార్యక్రమం జరగడం శుభ పరిణామ మన్నారు.వర్సిటీ రెక్టార్ ఆచార్య డి సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనే పదమే ఒక ఊపును ఉత్సాహాన్ని తెస్తుందని అలాంటిది ఫ్రెషర్స్ డే లాంటి కార్యక్రమం అంటే మరింత శోభాయమానంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం రామిరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం. బాబు రెడ్డి, రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె జయలక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వై కే సుందర కష్ణ, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపకులపతి కె.బి. చంద్రశేఖర్

ఎంబిఎ మొదటి సంవత్సర ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కష్ణా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల పరిధిలో ఎంబిఎ కోర్సు మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలను, పిజి 4వ సెమిస్టర్ రెగ్యులర్ పునఃమూల్యాంకన ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.బి. చంద్ర శేఖర్ ఆదేశాల మేరకు గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధనపు పరీక్షల నియంత్రణాధికారి డా. ఎల్ .సుశీల పాల్గొన్నారు. పరీక్షా ఫలితాలను మరియు పునః మూల్యాంకన ఫలితాలను వెబ్సైట్ లో www.kru.ac.in పొందుపరిచినట్లు అదనపు పరీక్షల నియంత్రణాధికారి డా. ఎల్.సుశీల తెలియజేశారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పట్టాభి ట్రైనింగ్ ఇన్సిట్యూట్ యూనియన్ బ్యాంక్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మచిలీపట్నం లో వచ్చే జనవరి 23 నుండి గ్రామీణ ప్రాంతాల యువతుల కు ఉచితంగా కంప్యూటర్ డిటిపి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్.నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. శిక్షణ కాలం 45 రోజులు ఉంటుందని, వయసు 18 నుండి 45 మధ్య ఉండాలన్నారు. శిక్షణా కాలంలో ఉచితంగా భోజనం, హాస్టల్ వసతి కూడా ఉంటుం దన్నారు. శిక్షణ పొందిన తరువాత సర్టిఫికేట్ ఇస్తామన్నారు. పేరు వాట్సాప్ ద్వారా గాని, 9603163936 ఫోన్ ద్వారా గానీ నమోదు చేసుకోవాలని కోరారు.

మార్పులకు అనుగుణంగా విద్యాబోధన

ప్రజాశక్తి-ఉయ్యూరు : బట్టీపట్టి చదివే విధానం నుంచి విద్యార్థులకు విద్యపట్ల ఆసక్తి కలిగే విధంగా బోధన పద్దతులు ఉండాలని గీతం యూనివర్సిటీ రిటైర్డ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్. శివప్ర సాద్ అన్నారు. నూతన విద్యావిధానంలో ఉన్నత విద్యలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా బోధన పద్ధతులపై గురువారం ఏజీఅండ్ ఎస్ ఎస్ కళాశాలలో అధ్యాపకులకు అవగా హన సమావేశంలో ఆయన పాల్గొని పలుసూచనలు చేశారు. పురాతన కాలం నుంచి ఇప్పటివరకు విద్యావిధానంలో జరుగుతున్న మార్పులను అనుసరించి తరగతి తదిలో విద్యార్థులకు బోధన విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఐద్వా ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేరళ రాష్ట్రం తివేంద్రంలో జనవరి 6 నుండి 9 వరకు జరిగే ఐద్వా ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి కోరారు. ఉయ్యూరులో నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో నిమ్మాది నాగమణి ఐద్వా జెండా ఆవిష్కరించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బి.కీర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింస రోజురోజుకూ పెరిగిపోతోందన్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సభ్యురాలు నిమ్మాది ప్రశాంతి, నాయకులు ప్రవళిక,స్వర్ణలత,లక్ష్మి, సంధ్యారాణి, ప్రమీల,సీత, శ్రీలక్ష్మి, రమాదేవి, దేవీ ప్రియ,లలిత తదితరులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

విద్యారంగంలో డిజిటల్ విప్లవం : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ, నాగాయలంక

విద్యారంగంలో భవిష్యత్తు అవసరాలను ముందే గుర్తించి డిజిటల్ విప్లవం తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అవనిగడ్డలో 8వ తరగతి విద్యార్థులకు 301, నాగాయలంకలో 8 వ తరగతి విద్యార్థులకు 360 మందికి ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ ట్యాబ్‌ల పంపిణీ ద్వారా ప్రతి విద్యార్థికి సిఎం జగన్ రూ.31 వేలు ఖర్చు చేస్తున్నారన్నారు. బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌ల ద్వారా నాణ్యమైన విద్య అందుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా బతకాలంటే ఇంగ్లీష్ అవసరం ఉంటుందన్నారు. రేపటి తరాల బాగు కోసం ఆలోచించే సీఎం జగన్ ఇంగ్లీష్ మీడియం తెచ్చారన్నారు. రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మ్యాథ్స్ డే నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఏర్పాటుచేసిన మ్యాక్స్ రంగోలిని ఎమ్మెల్యే ప్రారంభించి వారు వేసిన రంగవల్లులను తిలకించి ఆనందం వ్యక్తం చేయడంతో పాటు ముగ్గులు వేసిన విద్యార్థులను ప్రశంసించారు. మ్యాథ్స్ ఎగ్జిబిషన్ కూడా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు ప్రారంభించారు.తిలకించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.శైలజ కుమారి, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పులిగడ్డ విచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఉపసర్పంచ్ గాజుల జయ గోపాల్, ఎంఇఒ ఎన్ శివ శంకర్రావు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి ఎన్ బి గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిఐఎస్ లైసెన్స్ లేకుండా ఉత్పత్తులు తయారుచేస్తే సీజ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : బిఐఎస్ లైసెన్సు లేకుండా వివిధ ఉత్పత్తులు తయారు చేయకూడదని, వివిధ వస్తువులపై ప్రమాణాలు పాటించని తయారీదారులు ఉత్పత్తులు సీజ్ చేస్తామని బీఐఎస్ విజయవాడ సైంటిస్ట్-ఎఫ్/సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ ఎం.ఎ.జె. వినోద్, సైంటిస్ట్-డి/జాయింట్ డైరెక్టర్ వి. సాయి కుమార్లు తెలిపారు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు ఈ నెల 18 నుండి 24వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గురించి అవగాహన కార్యక్రమం గురువారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న భారతదేశంలో వస్తు ఉత్పత్తి వినియోగానికి పాటించవలసిన ప్రమాణాలను వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బంగారం, వెండి నాణ్యతా ప్రమాణాలకై కేటాయించు హాల్మార్క్ గురించి వివరించారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో 21,675 ఉత్పత్తులను బీఐఎస్ నాణ్యతా ప్రమాణాల పరిధిలోకి తెచ్చినట్లు, దేశ వ్యాప్తంగా 1107 ఉత్పత్తులకు బీఐఎస్ సర్టిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా వివిధ వస్తు ఉత్పత్తిదారులు లైసెన్సులు మంజూరుకు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకునే సౌలభ్యం బిఐఎస్ కల్పించిందని, ధరఖాస్తు చేసుకున్న 30 రోజులలోగా లైసెన్సులు జారీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ముడా



విసి బి. నారాయణ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి వెంకట్రావు, జిల్లా పంచాయితీ అధికారి నాగేశ్వరనాయక్, జిల్లా ఉద్యానశాఖాధికారి జె. జ్యోతి, సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి కె.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కరించాలి

- సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-వీరులపాడు

వీరులపాడు గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్త సమావేశం గురువారం పల్లెకంటి.బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉండి వారి సమస్యలు పరిష్కారం కోసం అధికారులు దష్టికి తీసుకెళ్లి ప్రజలకు అండగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. వీరులపాడు, కంచికచర్ల మండలాల రైతులు అనేక పంటలు సాగు చేస్తున్నారని, సాగర్ జలాలు తక్షణ విడుదల చేసి సాగుకు ఆటంకం కలగకుండా పంటలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో మిర్చి పసుపు మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు సాగునీరు అందించాలని కోరారు. గ్రామాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల ప్రైవేట్ వ్యాపారస్తులు రైతులు వద్ద అందిన కాడికి దోచుకుంటున్నారని వెంటనే పత్తి మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభిం చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విద్యుత్ మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తుందని, తక్షణమే మీటర్లను నిలుపుదల చేయాలని ఆయన అన్నారు. సిపిఎం జిల్లా



సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కార్మికులకు పూర్తిస్థాయి లో ఉపాధి కల్పించి ఉపాధి కూలీలని ఆదుకోవాలని కోరారు. అలాగే ఇప్పటివరకు పెండింగ్ ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, కోడూరు పిచ్చేశ్వరావు, గడ్డం ప్రభాకర్, మారపాక శ్రీను, హరిబండ్ల ఆనందరావు, సీనియర్ సిపిఎం నాయకులు వట్టి కొండ పార్థసారధి, గుంజి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



మంత్రి దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అధికారులు

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి చెల్లుబోయిన దంపతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానానికి రాష్ట్ర బి.సి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ దంపతులు అమ్మవారి దర్శనార్థం గురువారం ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

24న కేబీఎన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాకరపర్తి భావనారాయణ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఈ నెల 24వ తేదీన నిర్వహిం చనున్నట్లు కేబీఎన్ కళాశాల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డీపీ రామకృష్ణ, జల్లూరి నాగ శ్రీనివాసరావులు చెప్పారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రాంగణంలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం పోస్టర్‌ను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు టీ. శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీపీ రామకష్ణ, జల్లూరి నాగశ్రీనివాసరావు, కళాశాల పాలకవర్గ కోశాధికారి అన్నం రామకష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్ పాల్గొన్నారు.



సంక్షేమం, అభివద్ధే ధ్యేయంగా పరిపాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -నందిగామ : మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామాల అభివద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. గామ సర్పంచ్ పెంటమాల నిర్మల, మాజీ సర్పంచ్ వేల్పుల కిషోర్, రాజేంద్ర పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** స్థానిక 46వ డివిజన్‌లోని 142వ సచివాలయం పరిధిలో 150వ రోజు గురువారం నాడు గడప గడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి రాయన నరేంద్ర, వెన్నం రజినీ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటరీస్ మరియు నగరపాలక సంస్థ మరియు రెవిన్యు అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలిపై ఫిర్యాదు



పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సి పాలిటీ కమిషనర్‌పై పోలీస్ కేసు నమోదు చేయాలని విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌కి, కలెక్టర్ డిల్లీరావుకు గురువారం కొండపల్లి టిడిపి చెందిన మహిళ నేతలు ఫిర్యాదు అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో గడిచిన 4 రోజులు కిందట జరిగిన టీడీపి వైసిపి నేతలు ఘర్షణ వాతావరణంలో భాగంగా కమిషనర్ శ్రీధర్ తనను అసభ్యకరంగా మాట్లాడ రంటూ టిడిపి మహిళ కౌన్సిలర్ కరిమికొండ శ్రీలక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇబ్రహీంపట్నం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కమీషనర్ పర్వతనేని శ్రీధర్‌పై కరిమికొండ శ్రీలక్ష్మీ పిర్యాదు చేయగా ఇచ్చిన ఫిర్యాదు తీసుకోలేదంటూ విజయవాడ సిపిని కలిసి వినతిపత్రంతో కూడిన పిర్యాదు టిడిపి మహిళ నేతలు ఇచ్చారు. ఈ పిర్యాదులోని అంశాలను వారు ప్రస్తావిస్తూ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఘర్షణకు కారణమైన మున్సిపల్ కమీషనర్ యొక్క వ్యవహార శైలిపై యన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు విజయవాడ సిపి కాంతి రాణా టాటా కొండపల్లి పురపాలక వైస్ చైర్మన్‌అభ్యర్థి శ్రీలక్ష్మీ తెలుగుదేశం పార్టీ మహిళలతో పాటుగా వెళ్ళి ఫిర్యాదు చేశారు. తదనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన సంఘటనలపై వివరించామన్నారు. మొత్తం జరిగిన ఈ సంఘటన ఉన్నతాధికారులకు రాష్ట్ర తెలుగు మహిళ గాయత్రి పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి అంకెం ప్రియదర్శిని జనరల్ సెక్రటరీ యల్ దుర్గ కౌన్సిలర్లు ధరణికోట విజయలక్ష్మీ పులి అరుణ్‌కుమార్ జల్లి జ్యోతి జమాయి దేవకుమారి (అమ్మాజీ) నాయకులు చనుమోలు పద్మావతి పార్లమెంట్ తెలుగు మహిళఅధికార ప్రతినిధి జడ్పిటిసి మహాలక్ష్మీ పాల్గొని వివరించారు.

మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -నందిగామ

పట్టణంలోని ప్రతిభ ఎంఆర్ఆర్ కళాశాలలో మాదగ ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఆహ్వాన సదస్సుకు ఎక్సైజ్ సీఐ ఎన్. ఇంద్రజిత్, ఎస్ఐ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఖాసిం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ ఇంద్రజిత్తు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల దశలో సరదా కోసం చేసుకుని అలవాటు మీ జీవితాలను సర్వనాశం చేసే మహమ్మారిగా మారుతుందని హెచ్చరించారు. చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా గణిత మేధావి సర్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.



ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతున జెవివి నాయకులు



విజయవాడ వన్‌టౌన్‌లోని సైన్స్ సెంటర్‌లో...

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : 20వ శతాబ్ధంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరని డాక్టర్ జాకీర్‌హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మహాభాషా అన్నారు. ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కొండపల్లి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జెవివి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం సంతోష్‌కుమార్ అధ్యక్షన జరిగిన సభలో మహాభాష మాట్లాడుతూ బ్రిటీష్ పాలన కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త అని కోనియాడారు. జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, జాకీర్‌హుస్సేన్ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకురాలు ఎం దుర్గాభవాని, జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్‌కె సర్దార్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి యస్ నాగరాజు, గణిత ఉపాధ్యాయులు డి శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే రామానుజన్ జయంతిని పురస్కరించుకొని కొండపల్లి క్రాంతి హైస్కూల్‌లో మాథ్స్‌డేను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు గణితానికి సంబంధించిన పలు ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు.

సైన్సు సెంటర్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్ : పాఠశాల విద్యార్థులలో గణితం పట్ల ఆశక్తి పెంపొందించే లక్ష్యంతో, దేశం గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని భవానీపురం అప్‌కాస్ట్ (సైన్సు సెంటర్‌లో) గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్‌టిఆర్ జిల్లా డిఇఓ రేణుక మార్గనిర్దేశ కత్వంలో డిసి మైనం హుస్సేన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు, గైడ్ టీచర్స్ పాల్గొన్నారు. కార్యక్రమానికి అప్‌కాస్ట్ మెంబర్ సెక్రెటరీ డాక్టర్ వై.అపర్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తమ సజనాత్మకతను పెంపొందించుకొని, ఉత్తమ నైపుణ్యాలు సాధించాలని కోరారు. దీనికి అప్‌కాస్ట్ తమవంతు సహకారం ఎల్లప్పుడు అందించడానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లాస్థాయిలో నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్ (అంశం: శ్రీనివాస రామానుజన్) సజనాత్మక గణిత నమూనా పోటీల్లో వచ్చిన ఎగ్జిబిట్స్‌ను గణిత ఉపాధ్యాయులు ఎ.వి.వి. ప్రసాద్ బాబు, కె. వాణిశ్రీ, ఆర్.ఎ. గణేష్, ఎస్. రవికుమార్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అత్యుత్తమ ఐదు పోస్టర్స్‌కు మరియు ఐదు గణిత నమూనాలకు బహుమతులుగా శాస్త్ర వేత్తల బుక్స్, సర్టిఫికేట్స్, మెడల్స్ అందచేశారు. పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఎసి ఎన్. జయలక్ష్మి, ఆర్‌పి నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల :** కంచికచర్ల మండలం గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర వేత్త శ్రీ రామానుజ చిత్ర పటానికి పాఠశాల సిబ్బంది పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రామానుజ జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా రామకష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జాతీయ గణిత దినోత్సవ వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం జరిగాయి. శ్రీనివాసరామానుజాచార్యులు చిత్ర పటానికి పలువురు ప్రముఖులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **మచిలీపట్నం అర్బన్ :** స్థానిక సుకర్లాబాదలోని నెల్లూరు రవీంద్రభారతీ స్కూలులో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలలోని మేధా సంపత్తిని వెలికితీసే నేపథ్యంలో గురువారం మ్యాథ్ ఏక్సపో జరిపారు. ప్రిన్సిపాల్ వి. హరిణి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు దైనందిన జీవితంలో గణితం యొక్క ప్రాధాన్యతను తెలియజేసే విధంగా వివిధ గణిత నమునాలను, నృత్య ప్రదర్శనను,



అవనిగడ్డలో



రేమల్లెలో




తాడిగడపలో

స్కిట్లను ప్రదర్శించి గణిత శాస్త్రం పట్ల ఉన్న మక్కువను



మచిలీపట్నంలో

చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎం శివారెడ్డి, డీన్ శ్రీకాంత్, ఉపాధ్యాయలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లింగారెడ్డి పాలెం హై స్కూల్ హెడ్మాస్టర్ హాజరై మాట్లాడారు. అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి కింద రూ800, ద్వితీయ బహుమతిగా రూ. 500, తృతీయ బహుమతిగా రూ. 300 నగదు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులు రసాయన శాస్త్రంలో గణిత శాస్త్రం అనువర్తనాలను పిపిటిలు సహాయంతో వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ శాంతకుమారి, డాక్టర్ పి బి సత్య శ్రీ, గణిత శాస్త్ర విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు, గణిత శాస్త్రం అధ్యాపకులు డిఎం రత్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. **హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు మండలం రేమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం డి.ఝాన్సీ రాణి అధ్యక్షతన శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు, గణిత నమూనా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. గణిత ఉపాధ్యాయురాలు కే వెంకట కుమారి విద్యార్థులు చేత కత్యాధార గణిత నమూనాలను గణిత ఆకారాలను విభిన్న సూత్రాల సమాచారాన్ని చార్టుల రూపంలో ప్రదర్శించారు. విద్యార్థినీ విద్యార్థులకు రంగవల్లులు, వకృత్వ పోటీలు, గణిత నాటికలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు టీవీ లక్ష్మీ, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు డి.భాస్కరరావు, డి.రవి కిషోర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** మండలంలోని పెనమకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు గణిత శాస్త్ర విజ్ఞానం పెంపొందించే విధంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డి చేతులమీదుగా క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ నందేటి గంగా భవాని, ఎంపీటీసీ సభ్యులు మరీదు వెంకట శివ మధు బాబు పాల్గొన్నారు. **పెనమలూరు :** వైయస్సార్ తాడిగడప పురపాలక సంఘం 31వ వార్డు, కానూరు సనత్ నగర్ శ్రీనివాస హైస్కూల్‌లో మ్యాథమెటిక్స్‌కు సంబంధించిన కోణాలు,జ్యామితి ఆకారాలు, బహుబుజి, సిద్ధాంతాలు, పజిల్స్, త్రికోణమతి, మ్యాథమెటిక్స్ సూత్రాలు ఆరవ తరగతి, పదో తరగతి విద్యార్థులు ప్రదర్శించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. వైసిపి మైనార్టీ నాయకులు మహమ్మద్ సిద్ధిక్, స్కూల్ ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తంచేశారు.



తోట్లవల్లూరులో

పారదర్శక పాలనను అందిస్తున్న జగన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అవనిగడ్డ

దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు



బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

కోరారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డలోని మూడో సచివాలయం పరిధిలో 348 గహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, గ్రామ ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్, శ్రీ లంకమ్మ అమ్మవారి టెంపుల్ శివాలయం చైర్మన్లు చింతలపూడి బాలు, సింహాద్రి రామనాథం బాబు, మండల ట్రేడ్ యూనియన్ నాయకులు గార్లపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు లోకాయుక్త సమన్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు

నందిగామ మున్సిపాలిటీ పరిధిలో వైద్య, ఆరోగ్య శాఖ మాజీ ఉద్యోగి తెలుపు రేషన్ కార్డు పొందిన విషయమై తీసుకున్న చర్యలు నివేదిక సమర్పించనందుకు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషాకు రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్షణరెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్టు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన మాజీ ఉద్యోగి నిబంధనలకు విరుద్ధంగ తెలుపు రేషన్ కార్డు పొంది ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకున్నందుకు రాష్ట్ర లోకాయుక్తకు 2020వ సంవత్సరంలో ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. ఈవిషయమై తెలుపుకార్డు పొందిన మాజీ ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోనందుకు ఈనెల 29న హాజరు కావలసిందిగా జిల్లాకలెక్టర్ కు లోకాయుక్త సమన్లు జారీ చేసినట్టు తెలిపారు. జిల్లాల పునర్విభజన జరిగిన నేపథ్యంలో ఈకేసు ఎన్టీఆర్ జిల్లాకు బదిలీ కాగా నంది గామ తహసీల్దార్, నందిగామ సబ్ ఇన్స్పెక్టర్లకు 4 రోజుల్లో నివేదిక సమర్పించవలసిందిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు ఉత్తర్వులు జారీచేసినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

గన్నవరం : గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే వంశీ మోహన్ తెలిపారు. విద్యకు మించిన సంపద లేదని, అలాంటి విద్యను ప్రతి పేద విద్యార్థికి అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

420 కొత్త పింఛన్లు మంజూరు : ఎంపిడిఒ

గన్నవరం : గన్నవరం మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో 420 కొత్త పించన్లు మంజూరైనట్లు ఎంపిపి అనగాని రవి, ఎంపిడిఒ వెంకటేశ్వరరావు తెలిపారు. నూతన సంవత్సర కానుకగా పెంచిన పెన్షన్ రూ.2,500 నుండి రూ. 2,750లు గా పింఛన్ అంద చేస్తున్నట్లు చెప్పారు.

24న డయల్ యువర్ డిఎం

అవనిగడ్డ : అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. డిపో పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సలహాలు, సూచనలు ఫోను ద్వారా ఇవ్వాల్సిందిగా కోరారు. సెల్ : 9959225466లో సంప్రదించాలని కోరారు.

పేదల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం : ఆళ్ల

ప్రజాశక్తి-ఉంగుటూరు

రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వైసిపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటం లేదని టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు డాక్టర్ ఆరుమళ్ల వెంకట కృష్ణారెడ్డి విమర్శించారు. టిడిపి ఉంగుటూరు మండల కమిటీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ



నందమూరులో

మనరాష్ట్రానికి' కార్యక్రమం మండలంలోని నందమూరులో గురువారం జరిగింది. ఆరుమళ్ల వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా మందగించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి బాగా జరిగిందన్నారు. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పోతురాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ కార్యదర్శి సుంకర సురేష్, మండల ప్రసాద్, తుమ్మల సాయి, సీతారామయ్య, సుంకర శ్రీనివాస్, తలశిల సురేష్, దోనేపూడి రాధాకృష్ణ, బెజవాడ కృష్ణమూర్తి, దోనేపూడి సాంబశివరావు, మన్నం గంగాధరరావు, అనగాని నాగబాబు, పరసా నాగబాబు, బెజవాడ నాగరాజు, బెజవాడ రత్తయ్య, అనగాని బాబూరావు, ఆకునూరు కోటేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల కడుపు కొట్టాలని చూస్తే సహించేది లేదు : వ్యకాస

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

మండలంలోని పెనమకూరు దక్షిణ దళితవాడ ప్రాథమిక పాఠశాలలో వంట ఏజెన్సీ నిర్వాహకులు, స్వీపర్‌ను ఒకేసారి తొలగించటం దారుణమని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం తోట్లవల్లూరు మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, సిఐటియు మండల కార్యదర్శి వి.స్వరూప రాణి తీవ్రంగా ఖండించారు. గురువారంనాడు పాఠశాలకు వచ్చి బాధితుల పక్షాన నిలబడ్డారు. ఇదే విషయమై పాఠశాలలో హెచ్ఎం డిఎన్ శ్రీలక్ష్మిని నిలదీశారు. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా ఒకేసారి ఇద్దరిని ఎలా తొలగించారని ప్రశ్నించారు. కక్ష సాధింపు చర్యలు ఉండకూడదన్నారు. దురుసుగా వ్యవహరించారనీ, అహంకార పూరితంగానే తొలగించటం దారుణమని ఖండించారు. దీనికి సంజాయిషీ చెప్పాలని నిలదీశారు. రాజకీయాలకు దూరంగా ఉండాల్సింది పోయి బ్రతుకు తెరువుకోసం వంట ఏజెన్సీ నడుపుకుంటూ, ఊడ్చుకునే వారిని తొలగించటం అమానుష చర్యగా పేర్కొన్నారు. ఈనెల తొమ్మిదో తేదీన ఇద్దరిని తొలగించగా, 12న ఎస్ఎంసి కమిటీ సభ్యులు పుస్తకంలో తీర్మానం చేసినట్లు ఫోర్జరీ సంతకాలతో నమోదు చేసినట్లు గుర్తించామన్నారు.



హెచ్‌ఎంను నిలదీస్తున్న కమిటీ సభ్యులు

కనీసం ఎస్ఎంసి సభ్యుల తీర్మానం కూడా లేకుండా తొలగించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎంసి సభ్యుల ఫోర్జరీ సంతకాలతో తొలగించడం పట్ల నిజం తెలుసుకున్న ఎస్ఎంసి కమిటీ సభ్యులు గురువారం ఉపాధ్యాయురాలుపై వాగ్వాదానికి దిగారు. తమకు విషయం తెలియకుండా మీరు ఎలా వీరిని తొలగించారని, తొలగించే పక్షంలో తమ ఎస్ఎంసి కమిటీ సభ్యుల్లో ఎవరినైనా నియమిస్తే బాగుండేదన్నారు. రాజకీయ ఒత్తిళ్లతో బయట వారిని నియమించారని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని ప్రకాశరావు, స్వరూపరాణి హెచ్చరించారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఇటీవల మూడోవార్డులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గృహం దగ్ధమైన అవనిగడ్డ శ్రీనివాసరావు(వాసు) కుటుంబానికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం ఎమ్మెల్యే ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో పాటు గృహ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్ గ్రామ కార్యదర్శి తోట శ్రీనివాసరావు బీసీ నాయకులు అవనిగడ్డ రంగనాథ్ అవనిగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

కౌలురైతులకు రుణాలందేలా చర్యలు : కలెక్టర్



ప్రజాశక్తి-విజయవాడ: కౌలు రైతులను జాయింట్ లయిబులిటీ గ్రూప్స్ (జెఎల్‌జి)గా ఏర్పరచి బ్యాంకుల నుండి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్, కలెక్టర్ డిల్లీరావు అధికారులను కోరారు. నగరంలోని క్యాంప్ కార్యాలయం నుండి గురువారం కలెక్టర్ డిల్లీరావు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో కౌలు రైతులకు రుణాలు, ధాన్యం కొనుగోలు, కిసాన్ డ్రోన్స్ పైలట్ల శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డు లేని పక్షంలో నాలుగు నుండి ఐదుగురు కౌలు రైతులను జాయింట్ లయిబులిటీ గ్రూప్స్ (జెఎల్‌జి) గా బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డులను మంజూరు చేసినప్పటికి బ్యాంకర్లు కౌలు రైతులకు రుణాల మంజూరులో ఇబ్బందులను బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు. పంటల బీమాకు సంబంధించి ముఖ్యంగా మిర్చి పంటకు అందించాలవలసిన పంటల బీమాను త్వరితగతిన రైతులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధునాతన సాంకేతికతను వ్యవసాయ రంగంలో వినియోగించుకునే విధంగా కిసాన్ డ్రోన్స్ పైలట్ల శిక్షణకు కస్టమ్ హైరింగ్ సెంటర్స్‌లో నాలుగు నుండి ఐదుగురు సభ్యులను ఎంపిక చేసి వారిలో ఇంటర్‌గాని, పదవ తరగతి గాని అర్హత ఉన్నవారికి డ్రోన్ పైలట్ శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణ వ్యవసాయ భూమికి క్రిమిసంహారిక మందులు, ఎరువులను పిచికారి చేసేందుకు వినియోగించే కిసాన్ డ్రోన్స్ పట్ల రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పైలట్ శిక్షణను ఉచితంగా అందిస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. రైతులు కస్టమ్ హైరింగ్ గ్రూపులుగా ఏర్పడితే డ్రోన్స్‌ను పొందవచ్చునన్నారు.మొక్కల పెరుగుదలకు సహాయకారిగా ఉంటున్న మైక్రోన్యూట్రియంట్‌ను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ళలో తేమ శాతంపై రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాలలో యంటియు 1318 వరి రకం ధాన్యం కొనుగోళ్ళు చేయడంలో కొన్ని చోట్ల ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సభ్యులు కాన్ఫరెన్స్ దృష్టికి తీసుకురాగా తక్షణమే ఇబ్బందులను పరిష్కారించాలని కలెక్టర్ డిల్లీరావు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు.కాన్ఫరెన్సర్‌లో జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యం విజయభారతి, పౌరసరఫరాల శాఖ డియం శివరామమూర్తి, అగ్రి ఎడ్వయిజరీ బోర్డు చైర్మన్ దామోదర్ రెడ్డి, సభ్యులు నాగయ్య, బ్రహ్మయ్య, క్రిషి విజ్ఞాన కేంద్రం సుబ్బయ్య ఉన్నారు.

ప్లాటినమ్ ఆభరణాలపై ఆసక్తి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పండుగల సందర్భంగా స్వచ్ఛమైన 95 శాతం ప్లాటినమ్‌తో తీర్చిదిద్దిన ప్లాటినమ్ బ్యాండ్స్ ఆభరణాలను వినియోగదారుల కోసం అందిస్తున్నట్లు ప్లాటినమ్ డేస్ షోరూమ్ ప్రతినిధి కె.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో ప్లాటినమ్ ఆభరణాలను ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్నారని అంతేకాకుండా ప్రేమానుబంధాల కోసం ప్లాటినమ్ బ్యాండ్స్‌ను అందిస్తున్నారన్నారు. అందుకే ప్లాటినమ్ బ్యాండ్స్‌తో పాటు వివిధ రకాలైన ఆభరణాలను ప్రత్యేకంగా అందిస్తున్నామని తెలిపారు. విస్తృతశ్రేణిలో ప్లాటినమ్ కాంప్లిమెంటరీ డిజైన్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

25న జీ తెలుగు అవార్డుల కార్యక్రమం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వినోదాన్ని అందించడంలో అగ్రభాగాన ఉన్న జీ తెలుగు ఛానల్‌లో ఈనెల 25వ తేదీన అవార్డుల కార్యక్రమం ప్రసారమవుతుందని ప్రేక్షకులకు కనువిందు చేయనుందని ఛానల్ ప్రతినిధి రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం ప్రసారమవుతుందని క్రిస్మస్ రోజు ప్రత్యేకంగా ఆద్యంతం వినోదాన్ని అందించే కార్యక్రమంగా రూపొందించినట్లు పేర్కొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-వన్‌టౌన్: అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇస్లాంపేటలో షేక్ అత్తార్ అలీ (35) కుమారుడు సుక్ చాంద్ అలీతో కలిసి నివాసం ఉంటున్నాడు. సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్‌లో భార్య ఉంటుంది. కంసాలి పని నిమిత్తం అత్తార్ అలీ రెండు సంవత్సరాల క్రితం విజయవాడ వచ్చాడు. అప్పుల బాధతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుమారుడికి గురువారం మధ్యాహ్నం ఫోన్ చేశాడు. అనంతరం ఇంటి యాజమానితో కలిసి కుమారుడు ఇంటి తలుపులు పగులకొట్టి చూడగా అత్తార్ అలీ ఫ్యాన్‌కి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు పోతురాజు గుడి వెనక రోడ్డులో గురువారం రిటైనింగ్ వాల్ కూలి ట్రాక్టర్ కూడా పడిపోయింది. సమాచారం అందుకున్న స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అయితే ఈ రిటైనింగ్ వాల్ ప్రమాదభరితంగా ఉన్న విషయాన్ని పది రోజులు క్రితం ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి సత్యబాబు తీసుకెళ్లటమే గాక స్పందన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పుండ్కర్‌కు ఫిర్యాదు చేసి, వినతి పత్రం సమర్పించారు. గురువారం సంబంధిత కొండపై రోడ్డు నిర్మాణ నేపథ్యంలో ట్రాక్టర్ పైకి చేరటంతో ఒక్కసారిగా రిటైనింగ్ వాల్ కూలిపోయింది. దీంతో సత్యబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఇప్పటికైనా కూలిన రిటైనింగ్ వాల్ ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికన నూతన రిటైనింగ్ వాల్ నిర్మించాలని సత్యబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు జి నాగరాజు, కె లక్ష్మణ, ఎస్.సూరిబాబు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గొల్లపూడి-2 సచివాలయంలో జిఎంఎస్‌కెగా పని చేస్తున్న నాగలక్ష్మి విధులకు వెళ్తున్న క్రమంలో బుధవారం ఉదయం 9.30 గంటల సమయంలో సారాకొట్టు సెంటర్ వద్ద ఆంజనేయస్వామి గుడి నుండి రోడ్డు దాటుతున్న సుమారు 70 సంవత్సరాల వయసు గల వృద్ధుడిని వై జంక్షన్ నుండి గొల్లపూడి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. తీవ్ర గాయాలపాలైన వృద్ధుడిని 108 వాహనంలో విజయవాడ జిజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మొదటిపేజీ తరువాయి

దళితులపై పెరిగిన దాడులు

మాత్రమే రిక్రూట్ చేయడం దుర్మార్గమన్నారు. అర్హత కల్గిన వారందరిని ప్రమోషన్ చేయాలన్నారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఐఐటి ఢిల్లీ, ఖరగ్‌పూర్, వారణాసితో సహా 13 ఐఐటిలల్లో ఖాళీగా ఉన్న బ్లాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్లాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా ఖాళీగా ఉంచుతుండటం సిగ్గుచేటని విమర్శించారు. మనువాద, మతోన్మాద బీజేపీ చర్యలను వ్యతిరేకిస్తూ తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని వివరించారు. క్రిస్మస్, సంక్రాంతి పండుగల సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ కృష్ణాజిల్లా కార్యదర్శి నిమ్మాది గోపాల్, జిల్లా కమిటీ సభ్యురాలు ప్రశాంతి పాల్గొన్నారు.

గణితంపై పట్టు సాధించాలి : రమేష్

ప్రజాశక్తి-వన్‌టౌన్: గణితంపై పట్టు సాధించినప్పుడే ఇతర రంగాల్లోనూ మంచి విజయాలను అందుకుంటారని సీ ఛానల్ ఎండీ టీవీ రమేష్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న మ్యాథ్స్‌ఫిలియో- 2022 ముగింపు కార్యక్రమం ఆ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. రమేష్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా వారివారి రంగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉన్నతంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రధానంగా గణితంపై భయం పోగొట్టేందుకు రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు టీ. శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం రెండు రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందించారు. విద్యార్థులు గణితం ఆధారంగా రూపొందించిన నత్య రూపకాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. శ్రీనివాస రామానుజం



మెమోరియల్ అవార్డును మచిలీపట్నంకు చెందిన విద్యావేత్త డాక్టర్ డీఎస్ఎన్ శాస్త్రికు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రముఖులు ఎంవీ ప్రసాద్, గంగాధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, గణితశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ప్రఖ్యా సత్యనారాయణశర్మ, డాక్టర్ కే. రామకష్ణ, విభాగాధిపతి ఎం. లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE XIV TH ADDL. DISTRICT JUDGE CUM FAMILY COURT AT VIJAYAWADA
FCOP No. 491/2020

Between :
Ayyala. Deepthi .... Petitioner
Vs
Ayyala. Narayana Rao .... Respondent
To,
Ayyala Narayana Rao, S/o A.Gandhi Babu, Resident of C/o Thirupathamma, komidiguntla Lakulu, Christian pet, Near Church, Kolavennu Village, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ద్వారా మీరు ది. 04-01-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న తెలుపుకొన వలెను. లేనియెడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)

Ayyala Deepthi
Petitioner, Vijayawada

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 9/2015

బిట్వీన్
1. గోరెంట్ల అశ్వని
2. కోనేరు విజయలక్ష్మి ... వాదులు
అండ్
కోనేరు కృష్ణారావు వగైరా ... ప్రతివాదులు

డి5 : చలసాని వెంకట శివ నాగకుమార్ తండ్రి రాజేశ్వరరావు, 45 సం॥లు, ఆర్‌టిసి ఉద్యోగి, నూజివీడు.
ప్రస్తుతం : డోర్ నెం. 6-584-149, గ్రీన్ ఫీల్డ్స్ అపార్ట్‌మెంట్, ఎ బ్లాక్, నిడమానూరు రోడ్డు, పోరంకి, విజయవాడ.

పై నెంబరు దావాలో వాదులు - ప్రతివాదులపై దావా షెడ్యూలు దాఖలా ఆస్తిపై పై కోర్టులో పార్టీషను దావా దాఖలు చేయగా సదరు దావాలో 5వ ప్రతివాది దావా నోటీసు నిమిత్తం ది. 27-12-2022న వాయిదా అయివున్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు సదరు డి-5 పైకోర్టులో హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

వల్లభనేని రామారావు, ఎం.కాం., ఎల్‌ఎల్‌బి.,
దామెర్ల శివనాగరాజు
వాదుల తరపు అడ్వకేట్స్,
అవనిగడ్డ.

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. 20/21 ఇ.పి. 14/2003
ఓ.యస్.నెం. 17/2002

బిట్వీన్
మాలెంపాటి సత్యనారాయణ ... డి.హెచ్.ఆర్.
అండ్
సబ్బినేని రాధాకృష్ణ (డైడ్) వగైరా ... జెడిఆర్

ఆర్4 : సబ్బినేని లావణ్య, భర్త : రాధాకృష్ణ, హిందువు, 54 సం॥లు, నాగాయలంక. ప్రస్తుతం డోర్ నెం. 4-132, గుణదల, విజయవాడ.

పై నెంబరు ఇ.పీ.లో 1వ జెడిఆర్ సబ్బినేని రాధాకృష్ణ చినపోయినందున వారి వారసురాలిగా 4వ రెస్పాండెంట్‌ను చేర్చుటకు పై నెంబరులో ఇ.ఎ. 20/21 పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనులో ఆర్4 రెస్పాండెంట్‌కు ఎల్.ఆర్. వారసుల నోటీసు నిమిత్తం ది. 27-12-2022న వాయిదా అయివున్నది. కావున సదరు 4వ రెస్పాండెంటును ది. 27-12-2022 ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

వల్లభనేని రామారావు, ఎం.కాం., ఎల్‌ఎల్‌బి.,
దామెర్ల శివనాగరాజు
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్స్, అవనిగడ్డ.

మహారాజ శ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P.No.78/2022

Between:-
ఔరంగాబాదు వీరయ్య ...పిటీషనరు
మరియు
ముకేష్ కుమార్ వగైరాలు ....ప్రతివాదులు
To,
ముకేష్ కుమార్ తండ్రి విజయ్ కుమార్
R/o కిన్ హావర్ థానే గ్రామం ,బిచావన్,
మేయిన్ పురి జిల్లా, ఉత్తర ప్రదేశ్ -205267.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటిసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటిసు జారీ చేయవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ దావాను ది.9.1.2023వ తేదికీ వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30.ని.లకు మీరు స్వయంగా గాని, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా తేది 9-1-2023

కొణకంచి శ్రీనివాసరావు,
న్యాయవాది,
నందిగామ.

మహారాజ శ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.130/2015 in O.S.No.12/2010

Between:-
శ్రీ శుభకర ఎస్టేట్స్ రిప్రెజెంటేడ్ బై ఇట్సు ప్రోప్రైటర్ పెంటి నాగరాజు ....డిహెచ్ ఆర్
మరియు
షేక్ దాదా సాహెబ్ ...జెడిఆర్

జెడిఆర్
షేక్ దాదా సాహెబ్ తండ్రి కాలే మస్తాన్, జుజ్జూరు పోస్ట్, వీరులపాడు మండలం, ఎన్టిఆర్ జిల్లా.

పై నెంబరు ధరఖాస్తులోని డిహెచ్ ఆర్ ధరఖాస్తు దాఖలా జెడిఆర్ కు చెందిన షేడ్యూలు ఆస్థిని సి.పి.సి.సెక్షన్ 50 ప్రకారం రిజిష్టర్ సేల్ డీడ్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేసినందున యిందు విషయమై జెడిఆర్ కు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల ది.30-12-2022 తేదీన ఉదయం గం.10.30 ని.లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టు లో హాజరై కోర్టు వారి తో మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై పరోక్షమున విచారించి తీర్మానం చేయదురని తెలియజేయటమైనది.

శ్రీ కోర్టు వారి అనుమతితో
వాయిదా తేది 30-12-2022

కె.వి.సుబ్బారావు,
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది,
నందిగామ

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం

వాకర్స్ అసోసియేషన్ గన్నవరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్‌లో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దలు కేక్ కట్ చేశారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కోసం ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, ఆలవుట్ మిషన్లు వాకర్ సభ్యుల సహకారంతో వార్డెన్ ప్రకాష్‌కు



గన్నవరంలో

అందజేశారు. పిడి రాజుకు హుప్ రింగ్స్, వాలీ బాల్స్ ఫుట్ బాల్స్ కోన్స్ స్కిప్పింగ్ రోప్స్ అందజేశారు. పోలీస్ కానిస్టేబుల్ వీరంకి నాగేంద్ర (నాని) అథ్లెటిక్స్‌లో 200 మీటర్స్ రన్నింగ్ హై జంప్, 110 హార్డిల్స్‌లో ఈ మూడు విభాగాల్లోనూ మూడు బ్రాంజ్ మెడల్స్ గెలుపొందారు. దైవజనులు రెవరెండ్ వి.జీవ మనోహర్ (సిఎస్ఐ చర్చి గన్నవరం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాస్టర్ శ్రీనివాసరావు, కే ఎన్ బాబురావు, వి.విజయకుమార్, పోలిమెట్ల జయరాజు, వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ ముక్కామల సుబ్బారావు, టి ఎస్ ఆర్ కె ప్రసాద్, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మదుపల్లి బాలకృష్ణమూర్తి, సెక్రటరీ సిహెచ్ చంద్రశేఖరరావు, ట్రెజరర్ గంప సాంబశివరావు, మున్వర్ అహ్మద్, వీసం ప్రసాదరావు, నిర్వహణ బాధ్యతలు చూశారు. **గన్నవరం :** మండలంలోని పురుషోత్తపట్నం సెయింట్ జోసఫ్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు విచిత్ర వేషధారణలతో చేసిన డాన్సు, స్కిట్లు అలరించాయి.కొండపావులూరు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ శిలువ రాజు హాజరై ప్రసంగించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. ముస్తాబాద విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ బాలజోసఫ్ ఆంతోని, పాఠశాల కరస్పాండెంట్ టీనా, ప్రిన్సిపాల్ సిస్టర్ విజయ, సిస్టర్స్ నిషా, బిందు తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో గురువారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలు. ఘనంగా నిర్వహించారు, ముఖ్య అతిథులు మెరుగు ప్రకాష్ రావు, పాస్టర్ జంగం కిషోర్,



బాపులపాడు మండలంలో

వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బర్రె లెనిన్, గ్రామస్తులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. **గుడివాడ :** ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికి ఆచరణీయమని, ఆయన చూపిన ప్రేమ, సేవ మార్గాలలో పయనిస్తే విశ్వవ్యాప్తంగా శాంతిసమాధానాలు కలుగుతాయని చర్చి ఫాదర్ అన్నారు. స్థానిక గుడ్‌మెన్‌పేటలోని అవిలాపురి చిన్నధెర్సిమ్మ (ఆర్.సి.యం) దేవాలయం ఆవరణలో బుధవారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫాదర్ ఎం.లూయిస్‌రాజు సందేశం ఇచ్చారు.కౌన్సిల్ సభ్యులు బెజం సువర్ణరాజు, మెండు జోజిబాబు, మొండా కిరణ్‌కుమార్, పొంగులేటి జయరాజు, విచారణ పరిధిలోని, ఉపదేశకులు, విశ్వాసులు, చిన్నారులు పాల్గొన్నారు. స్థానిక ఏలూరురోడ్డులోని సెక్రెడ్ హార్ట్ (ఆర్‌సియం) అసుపత్రిలో చిన్నారులతో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలను యస్పికు్యూర్ ఫార్మా మేనేజర్ శ్రీరామ్‌రాజుతో కలసి ఘనంగా నిర్వహించారు. మౌంట్ కార్మిల్ దేవలయం విచారణ గురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్ సందేశం ఇచ్చారు. టిడిపి యూత్ నాయకులు పైడిముక్కల వంశీ, డాక్టర్ బెట్టి, డాక్టర్ వకులదేవి, హాస్పటల్ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.



గుడివాడలో

పోలీస్ సిబ్బంది పనితీరు భేష్

డిఎస్‌పి మహమ్మద్ బాషా

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఘంటసాల పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు బాగుందని అవనిగడ్డ డిఎస్పి మహబూబ్ బాషా అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డిఎస్పీ ఘంటసాల పోలీస్ స్టేషన్ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని పలు రికార్డులు, ఆయుధ సంపత్తిని



మాట్లాడుతున్న డిఎస్‌పి మహబూబ్‌భాష

పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులతో మాట్లాడిన డీఎస్పీ వారి పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ స్టేషన్లో నమోదైన కేసులు త్వరితగతిన పరిష్కరిస్తున్న ఎస్సై కుడిపూడి శ్రీనివాసు ను అభినందించారు. ప్రతి ఒక్కరూ ఫ్రెండ్లీ పోలీసు విధానం కలిగి ఉండాలని, విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కషి చేయాలని సూచించారు. ఘంటసాల మండలం పోలీస్ స్టేషన్ రీ మోడలింగ్ చేయడంతో చాలా బాగుందని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటి సంరక్షించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం పట్ల పోలీస్ సిబ్బంది పనితీరును మెచ్చుకున్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ స్టేషన్ రికార్డులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఎస్సై కుడిపూడి శ్రీనివాసును డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సిఐ బిబి రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయం : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే తన ధ్యేయమని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. గన్నవరం మండలం చిన ఆవుటపల్లి రావుపిన్ కళ్యాణమండపంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, స్మార్ట్ టెక్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. గన్నవరంలో స్మార్ట్ టెక్ కంపెనీ సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 1400 మంది నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరయ్యారని తెలిపారు. 30 కంపెనీలకు చెందిన ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొన్నారని, 750 మందికి వివిధ కంపెనీల్లో జాబ్‌లు సంపాదించారని వివరించారు. గడిచిన మూడేళ్లకాలంలో పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించిన ఘనత సిఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్గుతున్నాయన్నారు. ఎంఎస్ఎంఇల ద్వారా పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు సిఎం ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ వల్లభనేని వంశీమోహన్



అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవా భవనంలో గురువారం సబ్జా లలిత కుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు పొట్లూరి రవికుమార్, సూరపనేని పరంధామయ్య, సిహెచ్ రాజా, ఫణి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి రూ.30 వేలు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం ఆర్ కె జూనియర్ కాలేజ్‌లో ఇంటర్మీడియట్ ఎంపిసి సెకండ్ ఇయర్ విద్యార్థిని అంకం రజిని అనారోగ్యంతో విజయవాడ మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఆర్ కె సంస్థల అధినేత, కాలేజ్ సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ బండి రామకృష్ణ ఆర్ కె ఫౌండేషన్ ద్వారా రూ.10 వేలు, ఆర్కే కాలేజ్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ రూ.10 వేలు తనతో చదువుకుంటున్న ఆర్కే కాలేజ్ విద్యార్థులు రూ.10 వేలు మొత్తం రూ.30 వేలు అంకం రజిని వైద్యానికి తమ వంతు రజిని తండ్రి శ్రీనివాస్‌కు ఆర్కే కాలేజ్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రామకృష్ణ, కాలేజీ ప్రిన్సిపల్ అలెగ్జాండర్, కాలేజ్ ఏవో శివరామకృష్ణ , టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న బండి రామకృష్ణ

103 మందికి ఉచిత గుండె పరీక్షలు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలోని దేవరకోట గ్రామంలోని ఎస్.ఆర్.ఆర్.కే క్లినిక్‌లో గురువారం ఉచిత గుండె పరీక్షలు నిర్వహించారు. విజయవాడకు చెందిన హెల్ప్ హాస్పటల్ డాక్టర్ జి.సాయి 103 మందికి గుండె సంబంధిత వ్యాధులకు 2డి ఏకో, బిపి, షుగర్, ఇతర పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. దేవరకోట ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్యశిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను వేమూరి వెంకట సుబ్బారావు, వేమూరి రత్నగిరిరావు, వేమూరి దిలీప్ కుమార్ లు పర్యవేక్షించారు.

ఉదారత చాటుకున్న ఐఎఎస్ అధికారుల సతీమణుల సంఘం

అంధుల పాఠశాలకు రూ.లక్ష విరాళం అందజేత

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్రంలోని ఐఎఎస్ అధికారుల సతీమణుల సంఘం ఒక అంధుల పాఠశాలకు లక్షరూపాయల విరాళంను అందించి తమ ఉదారతను చాటుకుంది. గురువారం విజయవాడలోని గుణదలలో వున్న విజయమేరీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఫర్ ది బ్లైండ్‌కు వెళ్లి ఈ ఆర్థిక సాయంను అందించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సతీమణి పద్మప్రియ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పలువురు ఐఎఎస్ అధికారుల సతీమణులు పాల్గొన్నారు. విజయమేరీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఫర్ ది బ్లైండ్‌లోని వాష్‌రూమ్‌లతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ విరాళంను అందించినట్లు పద్మప్రియ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ జయరాణి తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు స్వీట్లు పంపిణీచేస్తున్న ఐఎఎస్ అధికారులు సతీమణులు


గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: స్థానిక సిద్ధార్థ నగర్ లోని లిటిల్ బ్రైన్స్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన అనేక గణిత ప్రాజెక్టులు మరియు భారతీయ గణిత శాస్త్రవేత్తలు సంబంధించిన ప్రసంగాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకుని గణిత శాస్త్రం లో మున్ముందు అనేక పరిశోధనలను చేయాలనీ పాఠశాల ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ ముక్తేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్రం లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యక బహుమతులు అందచేశారు. విద్యార్థులకు దైనందిక జీవితంలో గణిత శాస్త్రము యొక్క ఆవశ్యకతను గణిత ఉపాధ్యాయినురాలు అమరీన్ సుల్తానా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ సిడిపిఒ కార్యాలయంలో సూపర్వైజర్ కరుణకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లకు పెండింగ్లో ఉన్న మెనూ ఛార్జీలు విడుదల చేయాలని, బిఎల్ డ్యూటీల నుండి అంగనవాడీలను మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సీనియర్ నందిగాం ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సరళ, సువర్చల, రాజీ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



జూపూడిలో సిఎన్‌జి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జూపూడిలోని శ్రీసాయి రోడ్‌వేస్ హెచ్‌పిసిఎల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లో సిఎన్‌జి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ విజయవాడ డిప్యూటీ మేనేజర్ పమ్మి రవిశంకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు సిఎన్జీ ప్రత్యామ్నాయంగా ఉపయోగ పడుతుందన్నారు. మెగా సిటి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ (మెయిల్) హెచ్‌పిసియల్ సంయుక్త ఆధ్వర్యంలో జూపూడిలో నూతనంగా ఈ సిఎన్జీ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సహజ వాయివును ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే నాలుగు స్టేషన్లు ప్రారంభించామని ఐదవది జూపూడిలో ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ టి రాజేష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆనందరాజే గణేష్, ట్రాన్స్‌పోర్ట్స్ అధినేత వివి రాంప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ బి రవీంద్ర, ఫిల్లింగ్ స్టేషన్ డీలర్ పద్మారావు, మెయిల్ ప్రతినిధి రవికిరణ్, సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.



ఓవరాల్ ఛాంపియన్ ఏపి

ముగిసిన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ పోటీలు



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 3వ ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ పోటీలు-2022లో అతిథ్య రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ 789 పాయింట్లు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌లో అగ్రస్థానాన నిలిచింది. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణ 780 పాయింట్లతో రెండో స్థానంలో నిలువగా, మధ్యప్రదేశ్ 3వ స్థానం కైవసం చేసుకుంది. ఈ నెల 17న ఘనంగా ప్రారంభమైన పోటీలు క్రీడాకారుల కేరింతలు, విజయోత్సవ, ఆనందాల మధ్య గురువారం పూర్తయ్యాయి. ఆంధ్రప్రదేశ్ అతిథ్య రాష్ట్రంగా విజయవాడ, గుంటూరులోని వివిధ వేదికల వద్ద ఈ క్రీడలను నిర్వహించినప్పటికీ.. ప్రారంభ వేడుకలు నిర్వహించిన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికలోనే ముగింపు వేడుకలను నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర ఛాంపియన్‌లకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ 22 క్రీడాంశాలలో ఛాంపియన్‌లుగా నిలిచిన వివిధ రాష్ట్రాల క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 4,300 మంది క్రీడాకారులు ఆరు రోజుల పాటు ఈ క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కేంద్రం, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారం మరువలేనిదన్నారు. జాతీయ క్రీడలు-2022 నిర్వహణ కోసం తక్కువ సమయంలో దాదాపు ఏడు మందికి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎమ్.జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

అండర్ 19 విభాగంలో విజేతల వివరాలు

- బాస్కెట్ బాల్ బాలుర విభాగంలో మొదటి స్థానంలో సిక్కిం, రెండో స్థానంలో మిజోరాం, మూడోస్థానంలో మణిపూర్ నిలిచాయి.
- ఫుట్ బాల్ బాలుర విభాగంలో మొదటి స్థానంలో జార?ండ్, రెండో స్థానంలో మణిపూర్, మూడోస్థానంలో వెస్ట్ బెంగాల్ సత్తా చాటాయి.
- ఫుట్ బాల్ బాలికల విభాగంలో మొదటి స్థానంలో జార?ండ్, రెండో స్థానంలో వెస్ట్ బెంగాల్, మూడోస్థానంలో సిక్కిం నిలిచాయి.
- హ్యాండ్ బాల్ బాలుర విభాగంలో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్, రెండోస్థానంలో తెలంగాణ, మూడోస్థానంలో ఛత్తీస్ గడ్ పొందాయి.
- హ్యాండ్ బాల్ బాలికల విభాగంలో మొదటిస్థానంలో మధ్యప్రదేశ్, రెండోస్థానంలో తెలంగాణ, మూడోస్థానంలో గుజరాత్ నిలిచాయి.
- హాకీ బాలుర విభాగంలో మొదటిస్థానంలో ఒడిశా, రెండోస్థానంలో గుజరాత్, మూడోస్థానంలో తెలంగాణ నిలిచాయి.
- హాకీ బాలికల విభాగంలో మొదటిస్థానంలో మహారాష్ట్ర, రెండోస్థానంలో ఒడిశా, మూడోస్థానంలో గుజరాత్ కైవసం చేసుకున్నాయి.
- కబడ్డీ బాలుర విభాగంలో మొదటి స్థానంలో తెలంగాణ, రెండోస్థానంలో ఉత్తరాఖండ్, మూడోస్థానంలో ఛత్తీస్ గడ్ నిలిచాయి.
- కబడ్డీ బాలికల విభాగంలో మొదటి స్థానంలో కర్ణాటక, రెండోస్థానంలో తెలంగాణ, మూడోస్థానంలో ఒడిశా నిలిచాయి.
- ఖోఖో అండర్ 19 బాలుర విభాగంలో మొదటిస్థానంలో ఛత్తీస్ గడ్, రెండోస్థానంలో ఆంధ్రప్రదేశ్, మూడోస్థానంలో తెలంగాణ నిలిచాయి.
- ఖోఖో అండర్ 19 బాలికల విభాగంలో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్, రెండోస్థానంలో మహారాష్ట్ర, మూడోస్థానంలో ఛత్తీస్ గడ్ నిలిచాయి..
- వాలీబాల్ అండర్ 19 బాలుర విభాగంలో మొదటిస్థానంలో ఆంధ్రప్రదేశ్, రెండోస్థానంలో తమిళనాడు, మూడోస్థానంలో తెలంగాణ నిలిచాయి.
- వాలీబాల్ అండర్ 19 బాలికల విభాగంలో మొదటిస్థానంలో తెలంగాణ, రెండోస్థానంలో మణిపూర్, మూడోస్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచాయి.

స్కేటింగ్‌లో 'శారద' విద్యార్థినికి పతకాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 11వ తేదీన బెంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో నగరంలోని శారద విద్యా సంస్థల విద్యార్థిని అంచితా ఆర్ పాయ్ ప్రతిభ కనపరచి పతకాలు సాధించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వ.శారదాదేవి తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థిని మొగల్‌రాజపురంలోని కళాశాల ప్రాంగణంలో బుధవారం అభినందించారు. అనంతరం శారదాదేవి మాట్లాడుతూ శారద విద్యా సంస్థలు విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అంచితా పాయ్ జాతీయ స్థాయిలో జరిగిన స్కేటింగ్ పోటీలలో వెండి పతకం సాధించిందని తెలిపారు. తమ విద్యా సంస్థల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని గతంలో కూడా ఎన్నో పతకాలు సాధఖించారని తెలిపారు. ఈసందర్భంగా కళాశాల అడ్వైజరు ఈఎస్‌ఆర్‌కె ప్రసాద్, కళాశాల జనరల్ మేనేజర్ జి.వి.రావు, కళాశాల అధ్యాపకులు అంచితా పాయ్‌ని అభినందించారు



బాధిరాలికి ఐద్వా పరామర్శ

ప్రజాశక్తి-విజయవాడ

ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న పాత ప్రభుత్వ వైద్యశాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ఆందోళన చేయాల్సి వస్తోందని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె సరోజ హెచ్చరించారు. బాధితురాలిని ఐద్వా జిల్లా అధ్యక్షులు సరోజాతో పాటు పశ్చిమ సిటీ కార్యదర్శి జి ఆదిలక్ష్మీ, నాయకులు స్వప్న తదితరులు గురువారం పరామర్శించి మీడియాతో మాట్లాడారు. పాత ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు అత్యంత దారుణంగా తయారయ్యాయని అన్నారు. గర్భిణీ స్త్రీల అవస్థలు వైద్యశాలలో వర్ణనాతీతంగా తయారయ్యాయని అన్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గర్భిణీ స్త్రీ నేలపైనే ప్రసవం కావడం పట్ల జిల్లా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. వైద్యశాలలో వైద్య సిబ్బందిని భర్తీచేయడంతో పాటు వైద్య పరికరాలు, మందులు, బెడ్స్, ఇతర మౌలిక వనరులు కల్పించాలని కోరారు. అంతేగాక ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వైద్యశాల బిల్డింగ్‌ను సత్వరమే పూర్తి చేయాలని కోరారు.

సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బిఆర్‌టిఎస్ రోడ్డులోని ఎన్‌పిఆర్ శ్రామిక భవన్‌లో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం గురువారం జరిగింది. మహాసభలను విజయవంతం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రెండో తేదీన జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శి కె దుర్గారావు, ఎంవి సుధాకర్, నాయకులు ఎం సీతారాములు, వై సుబ్బారావు, బి గోవింద్, ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరువూరు: సిఐటియు రాష్ట్ర 16వ మహాసభ వాల్‌పోస్టర్‌ను గురువారం తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విడుదల చేశారు. ఈ మహాసభను కార్మికులు జయప్రదం చేయాలని సీఐటీయు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్వీ.భద్రం, మరకాల ఇజ్రాయిల్, ఆకుల రామారావు, బాబు, శ్రీను, లాలయ్య, లోకేశ్వరావు, గోపి, వెంకటనారాయణ పాల్గొన్నారు.





సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో పాల్గొనాలి : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో పాల్గొని విజయవాడ నగర వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా పిలుపునిచ్చారు. సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో భాగంగా గురువారం పోలీసు కమిషనర్‌ను విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బంది కలిసి సర్వేలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించిన నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపి కోరారు. ఈ నెల 23న సర్వే ముగుస్తుందని, ఇప్పటి వరకు రెండు లక్షల మందికి పైగా సర్వే చేయడం జరిగిందన్నారు.

మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: నేషనల్ మెయిన్స్ మెరిట్ కం స్కాలర్షిప్ మెటీరియల్‌ను పిఆర్‌టియు ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి ఎల్.నాగరాజు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధనతో పాటు సామాజిక బాధ్యతగా మెటీరియల్‌ను అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు నాయక్ బెల్లంకొండ, పూర్ణయ్య, గౌరవ అధ్యక్షులు కుమార్‌బాబు, అజ్మీర్, వెంకటప్పయ్య, రాంప్రసాద్ పాల్గొన్నారు.